**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ:. 24.01.2017.**

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లు

విజయవాడ నగరంలో ది.26.01.2017న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, గౌరవనీయ రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రివర్యులు, ఇతర ముఖ్య అతిధులు మరియు ప్రముఖులు నగరాన్ని సందర్శిస్తారు. ఆరోజు ఈ క్రింది పేర్కొనబడిన ముఖ్య కూడళ్ళలో **ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్‌ని మళ్ళించడం జరుగుతుంది.** కావున నగర ప్రజలందరు ఇందుకు సహకరించి ఈ వేడుకను జయప్రదం చేయగలరని మనవి.

## I ఆహ్వానితులకు సూచనలు:

**1) "ఎ1" మరియు "బి1" కార్ పాసులు కలిగిన ఆహ్వానితులు ప్రయాణము చేయవలసిన మార్గములు:**

ఎ) పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్స్ వైపునుండి వాహనములలో వచ్చు **"ఎ1" మరియు "బి1" కార్ పాసులు** కలిగిన ఆహ్వానితులు డి.సి.పి. బంగ్లా – ఆర్.టి.ఓ. జంక్షన్ మీదుగా స్టేడియానికి చేరుకోవలయును.

బి) బెంజిసర్కిల్ వైపునుండి వచ్చు **"ఎ1" మరియు "బి1" కార్ పాసులు** కలిగిన ఆహ్వానితులు డి.వి.మానర్ – పి.వి.పి.జంక్షన్ మీదుగా స్టేడియానికి చేరుకోవలయును.

సి) మొగల్రాజపురం వైపునుండి వచ్చు ఆహ్వానితులు టిక్కిల్‌రోడ్డు (డివి మానర్ రోడ్డు) నుండి బందర్‌రోడ్డు, అక్కడి నుండి పివిపి జంక్షన్ మీదుగా ప్రయాణం చేసి స్టేడియానికి చేరుకోవాలి.

డి) కృష్ణలంక వైపునుండి వచ్చు ఆహ్వానితులు ఫైర్ స్టేషన్ – రాఘవయ్య పార్క్ –డి.సి.పి. బంగ్లా–ఆర్.టి.ఓ. జంక్షన్ మీదుగా స్టేడియానికి చేరుకోవలయును.

*(మిగతా 2వ పేజీలో ...)*

**2) "ఎ1" కార్ పాసులు కలిగిన ఆహ్వానితులు:-**

ఈ పాసులు కలిగిన ఆహ్వానితులు **" గేటు నెం-1"** ద్వారా స్టేడియంలోనికి చేరుకుని, దిగిన తరువాత వాహనములను **"హ్యాండ్ బాల్ కోర్టులో"** నిండిన తరువాత గేట్ నెం.7 గిరిపురం రోడ్డు ద్వారా ప్రయాణించి **" బిషప్ అజరయ్యా స్కూల్‌లో "** పార్కింగ్‌లో నిలుపుకోవాలి. అన్ని ఎస్కార్టు మరియు పైలట్ వాహనాలు గేటు నెం-1 " వరకు వచ్చి ఆహ్వానితుల్ని దింపిన తరువాత బిషప్ అజరయ్యా స్కూల్‌లో" వాహనాలను నిలుపుకుని వేచి ఉండవలెను.

**3) "బి1" కార్ పాసులు కలిగిన ఆహ్వానితులు:-**

ఈ పాసులు కలిగిన ఆహ్వానితులు **" గేటు నెం-2"** ద్వారా స్టేడియంలోనికి చేరుకుని దిగిన తరువాత **" గేటు నెం-3"** ద్వారా బయటకు వెళ్ళి వాహనములను పోలీస్ పెరేడ్ గ్రౌండు నందు నిలుపుకోవాలి.

**4) "వి" కార్ పాసులు కలిగిన ఆహ్వానితులు:-**

ఈ పాసులు కలిగిన ఆహ్వానితులు తప్పనిసరిగా తమ వాహనాలను పి.డబ్ల్యుడి. గ్రౌండు నందు గాని లేక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ నందు పార్క్ చేసుకుని స్టేడియం వరకు నడిచి వెళ్ళి గేట్ నెం-4 ద్వారా స్టేడియంలోనికి ప్రవేశించాలి.

**5)** రిపబ్లిక్ డే పెరేడ్ అనంతరం **" "ఎ1" మరియు "బి1" కార్ పాసులు** వారి వాహనములు ఆహ్వానితులు దిగిన చోటికి చేరుకుని వారిని ఎక్కించుకోవాలి.

**6)** అన్ని పోలీస్ సిబ్బంది, ఎస్కార్ట్ వాహనాలను బిషప్ అజరయ్య స్కూలు నందు పార్క్ చేసుకోవాలి.

## II. స్కూల్ పిల్లలను తీసుకుని వచ్చే బస్సులు:-

అన్ని స్కూల్ బస్సులు ఉదయం 7 గంటలలోపే స్టేడియానికి చేరుకోవాలి. ఆ తరువాత వచ్చే ఏ బస్సులు కూడా అనుమతించబడవు.

**ఎ)** ఆటోనగర్ మరియు పటమట నుండి గణతంత్ర వేడుకలకు పిల్లలకు తీసుకొనివచ్చు బస్సులు బందరు రోడ్డు మీదుగా వచ్చి వెటర్నరి జంక్షన్ వద్దనే నిలుపుదల చేసి, పిల్లలను దింపి నేతాజి బ్రిడ్జి మీదుగా హైవే ప్రక్కన గల ఫీడర్ రోడ్డులో పార్క్ చేసుకొనవలెను.

**బి)** భవానీపురం, ఒన్‌టౌన్ నుండి గణతంత్ర వేడుకలకు పిల్లలను తీసుకొనివచ్చు బస్సులు ప్రకాశం రోడ్డు మీదుగా వచ్చి, పుష్పా హోటల్ సెంటర్ నుండి నైస్ బార్, శిఖామణి సెంటర్ వద్ద నిలుపుదల చేసి, పిల్లలను దింపి మధు చౌక్, గిరిపురం రోడ్డు మీదుగా ఆర్.ఆర్.ఆర్. చికెన్ సెంటర్ నుండి సిద్దార్ధా స్కూల్ మరియు సిద్దార్ధా మేనేజ్‌మెంట్ కళాశాల నందు నిలుపుదల చేసుకొనవలెను.

*(మిగతా 3వ పేజీలో ...)*

**సి)** సింగ్‌నగర్, సత్యనారాయణపురం మరియు రామవరప్పాడు నుండి గణతంత్ర వేడుకలకు పిల్లలను తీసుకొనివచ్చు బస్సులు ఏలూరు రోడ్డు నుండి చుట్టుగుంట వద్ద మళ్ళించి విశాలాంధ్ర రోడ్డు మీదుగా నైస్ బార్, శిఖామణి సెంటర్ వద్ద నిలుపుదల చేసి, పిల్లలను దింపి మధు చౌక్, గిరిపురం రోడ్డు మీదుగా ఆర్.ఆర్. చికెన్ సెంటర్ నుండి సిద్దార్థ స్కూల్ మరియు సిద్దార్థ మేనేజ్‌మెంట్ కళాశాలలో నిలుపుదల చేసుకొనవలెను.

## III.<u>సాదారణ ప్రజలకు సూచనలు :-</u>

**1.** ఆటోనగర్, పటమట నుండి వచ్చే అన్ని రకాల వాహనములు మరియు బస్సులు జెంజిసర్కిల్ వద్ద స్క్యూబ్రిడ్జి వైపునుండి హైవేమీదుగా మళ్ళించబడి బందర్‌లాకుల నుండి గవర్నర్‌పేట-2 ఆర్.టి.సి. డిపో, రాష్ట్రఫైర్ సర్వీస్ ఆఫీస్ మీదుగా ఒన్‌టౌన్ బస్టాండు వైపుకి అనుమతించబడును.

**2.** బస్టాండ్ మరియు ఒన్‌టౌన్ నుండి బందరు రోడ్డులోనికి వచ్చు అన్నిరకాల వాహనాలు మరియు బస్సులు రాఘవయ్య పార్క్ వద్దనే హైవే మీదకు మళ్ళించబడి, వారధి, స్క్యూబ్రిడ్జి మీదుగా జెంజిసర్కిల్ వద్దకు అనుమతించబడతాయి.

**3.** ఏ విధమైన కార్ పాసులు లేనివారు తప్పనిసరిగా తమ వాహనాలను పి.డబ్ల్యూడి. గ్రౌండు లేదా సిద్దార్థా పబ్లిక్ స్కూల్ లేదా సిద్దార్థా కళాశాల నందు లేదా ఫీడర్ రోడ్డు నందు పార్క్ చేసుకుని స్టేడియం వరకు నడిచి వెళ్ళాలి. అక్కడ గేట్ నెం-6,7,8,9 ద్వారా స్టేడియంలోనికి ప్రవేశించాలి.

**IV.** రెడ్ సర్కిల్ నుండి ఆర్.టి.ఏ జంక్షన్ మరియు శిఖామణి జంక్షన్ నుండి వెటర్నరీ జంక్షన్ వరకు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు.

**V.** సాధారణ ప్రజలు స్టేడియమునకు ఉదయం 7 గంటలలోపు చేరుకోవాలి.

**VI.** పాసులు కలవారు, వి.ఐ.పి.లు స్టేడియమునకు ఉదయం 7.15 నిమిషాలలోపు చేరుకోవాలి.

భద్రతా కారణాల రీత్యా ది.26.01.2017 వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు వాకర్స్‌కు అనుమతి ఉండదు. దీనికి ప్రజలు సహకరించగలరు.

**పోలీస్ కమీషనర్**
**విజయవాడ సిటీ.**